క్షమాపణ చెప్పాకే రావాలి.. రాహుల్!

మొదటిపేజీ తరువాయి...

విద్యార్థులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఆటోడ్రైవర్లు, చేనేత కార్మికులు, మూసీ, హైడ్రా బాధితులు ఇలా అన్ని వర్గాలను నయవంచనకు గురిచేశారని మండిపడ్డారు. ఒక్కటంటే ఒక్క మాట కూడా నిలబెట్టుకోకుండా ప్రజలను మోసం చేశారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను హింసించే పులకేసి మాదిరిగా వ్యవహరిస్తున్నా ఏవీ తెలియనట్టు ఢిల్లీలో గప్‌చుప్‌గా నటిస్తున్నారని ఎద్దేవా చేశారు.

రాష్ట్రాన్ని నిండా ముంచి..

అధికారంలోకి వస్తే అభయహస్తం అందిస్తామంటూ నమ్మబలికి భస్మాసుర హస్తంతో తెలంగాణ ప్రజలను నిండా ముంచారని కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీల అమలు బాధ్యత తనదేనని చెప్పిన రాహుల్‌గాంధీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటువైపు తొంగి కూడా చూడలేదని విమర్శించారు. 300 రోజులైనా పరిమిత ఉచిత బస్సు మినహా ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయలేని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వానిదని దుయ్యబట్టారు. రైతు రుణమాఫీ, రైతు భరోసాను ఎగ్గొట్టి బోనస్‌ను బోగస్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయలేని దద్దమ్మ మాదిరిగా సర్కార్ తయారైందని మండిపడ్డారు.

ఎక్కడ దాక్కున్నారు?

మూసీ, హైడ్రా పేరుతో కాంగ్రెస్ సర్కార్ పేద, మధ్య తరగతి ప్రజల పొట్ట కొడుతున్నదని కేటీఆర్ విమర్శించారు. హైడ్రా, మూసీ పేరు చెప్తేనే ప్రజలు హడలిపోయే పరిస్థితి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలకు గూడు కట్టిస్తామంటూ నమ్మబలికి వాళ్ల గూడును చెదరగొట్టిన గొప్ప పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఎద్దేవా చేశారు. ఇండ్లను కూలగొడుతుంటే పేద, మధ్య తరగతి ప్రజలు చేసిన ఆర్తనాదాలు మీకు వినబడలేదా? అని ప్రశ్నించారు. తెలంగాణలో చిన్న పిల్లాడు పిలిచినా వస్తానని బీరాలు పలికిన రాహుల్‌గాంధీ ఇంతకాలం ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు.

దమ్ముందా....రాహుల్‌గాంధీ?

అశోక్‌నగర్‌కు వచ్చి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలకు నాది భరోసా అని చెప్పి ఆ నిరుద్యోగులను మోసం చేస్తున్నందుకు సిగ్గు అనిపించడం లేదా? అంటూ రాహుల్‌గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. అశోక్‌నగర్‌లోని నిరుద్యోగులు, విద్యార్థులు, రైతుల వద్దకు వెళ్లేందుకు రాహుల్‌గాంధీకి దమ్ముందా? అని సవాల్ చేశారు. మీకు రక్షణ కల్పిస్తున్న పోలీసుల దగ్గరకు వెళ్లేందుకు? మూసీ, హైడ్రా బాధితులను పరామర్శించేందుకు? ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాల దగ్గరకు, వీధినపడ్డ ఆటో డ్రైవర్ల దగ్గరకు వెళ్లేందుకు? అసలు తెలంగాణ ప్రజల ముందుకు వచ్చేందుకు దమ్ముందా? అని ప్రశ్నించారు.

అసలు పాపం రాహుల్‌దే...

> రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఏమాత్రం అంచనా వేయకుండా నేల విడిచి సాము చేసిన కారణంగా తెలంగాణ భవిష్యత్తు తలకిందులుగా మారిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి మించి హామీలు ఇస్తే ఆ రాష్ట్రం దివాళా తీస్తుందని స్వయంగా పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్న విషయాన్ని ఉదహరించారు. అధికారమే పరమావధిగా హామీలు ఇచ్చిన పాపంలో ప్రధాన భాగస్వామి రాహుల్‌గాంధీయేనని దుయ్యబట్టారు. తెలంగాణ ఆగమయ్యేందుకు ప్రధాన కారణం రాహుల్‌గాంధీయేనని, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రాహుల్.. అశోక్‌నగర్‌కు రా!

- మా ఆక్రందనలు మీకు వినిపించడం లేదా?
- చాయ్ తాగుతూ నిరుద్యోగులను ఓదార్చండి
- ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి ?
- కుల గణన కోసం వస్తున్నట్టే మాకోసం రారెందుకు?
- సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్న నిరుద్యోగులు

అశోక్‌నగర్‌లో గత ఏడాది ఆందోళనల చిత్రాలతో నిరసన తెలుపుతున్న నిరుద్యోగులు

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): కులగణనపై చర్చకు హైదరాబాద్‌కు వస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అశోక్‌నగర్‌కు రావాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. అశోక్‌నగర్‌కు వచ్చి.. తమ సమస్యలు వినాలని కోరుతున్నారు. గత ఎన్నికల సమయంలో వచ్చి కలతచెందానని బూటకపు కన్నీళ్లుకార్చిన రాహుల్‌గాంధీకి తమ ఆక్రందనలు వినిపించడం లేదా..? గతంలో వచ్చినట్టే మళ్లీ ఇప్పుడు రారెందుకు? అని ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగ జేఏసీ పేరుతో బస్సు యాత్రలు జరిపించి, గ్రూప్స్ పోస్టులను పెంచుతామని ఆశచూపించి, ఎన్నికల్లో వాడుకుని, గెలిచాక వదిలేయడం సబబేనా ? అని సోషల్ మీడియాలో మండిపడుతున్నారు. నిరుడు నవంబర్‌లో రాత్రి 8.30 గంటల సమయంలో రాహుల్‌గాంధీ అకస్మాత్తుగా సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద ప్రత్యక్షమయ్యారు. ఆ తర్వాత అశోక్‌నగర్‌కు చేరుకున్నారు. నిరుద్యోగులతో ముచ్చటించారు. నాడు అకస్మాత్తుగా హైదరాబాద్‌లో కనిపించిన రాహుల్ గాంధీ.. నేడు కూడా అంతే వేగంగా వచ్చి తమను ఓదార్చాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. నాడు సామాన్యుడిలా హడావుడి లేకుండా నడుచుకుంటూ వచ్చి.. నిరుద్యోగులతో చాయ్ తాగుతూ ఓదార్చినట్టు నటించిన రాహుల్ గాంధీ.. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన మా సమస్యలు విని చాయ్ తాగాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

ఇవీ నిరుద్యోగుల డిమాండ్లు

- హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీ అశోక్‌నగర్‌కు రావాలి. నిరుద్యోగులతో భేటీ కావాలి.
- ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన తర్వాతే ఉద్యోగ నియామక పరీక్షలను నిర్వహించాలి.
- గ్రూప్ -2, గ్రూప్ -3 ఉద్యోగాలపై అనుమానాలను నివృత్తి చేయాలి
- జీవో 46 గురించి మాట్లాడాలి. న్యాయం చేయాలి
- తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదంటే మరీ ప్రామాణిక పుస్తకాలేంటో చర్చించాలి
- జాబ్ క్యాలెండర్‌పై నిరుద్యోగులకిచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి.

ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలిస్తాం

''హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో వివిధ పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న యువతను కలిశాను. తెలంగాణ వస్తే తమకు కొలువులు వస్తాయని ఆశించామని, రాష్ట్రం వచ్చి పదేండ్లయినా తమ ఆకాంక్షలు నెరవేరలేదని వారు ఆవేదన వ్యక్తం చేయడం నన్ను కలిచివేసింది. కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ యువతకు న్యాయం జరగలేదు. 30 లక్షల మంది నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయారు. వారు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలోనే వారికి కొలువులు రాని దుస్థితి. అందుకే వారి కలలు సాకారం అయ్యేలా.. కాంగ్రెస్ పార్టీ రూపొందించిన జాబ్ క్యాలెండర్‌ను వారికి చూపించి వారిలో భరోసా నింపే ప్రయత్నం చేశాను. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే, 2 లక్షల నియామకాలను పూర్తి చేసి యువతకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం''

రాహుల్ గాంధీ ట్వీట్ (25/11/2023)

అశోక్‌నగర్‌కు వచ్చి ఏ పుస్తకాలు చదవాలో చెప్పాలి

రాహుల్‌గాంధీ అశోక్‌నగర్‌కు రావాలి. వచ్చి నిరుద్యోగుల సమస్యలు వినాలి. ఏ పుస్తకాలు ప్రామాణికమో.. వేటిని చదవాలో స్పష్టంచేయాలి. ప్రామాణిక పుస్తకాలులేని రిక్రూట్‌మెంట్ పారదర్శకంగా ఉంటుందా..? అన్నది చెప్పాలి. పోస్టుల పెంపు లేదు. 2లక్షల ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ ఎటుపోయిందో తెలియదు. నిరుడు అశోక్‌నగర్‌కు వచ్చినట్టే ఇప్పుడు అశోక్‌నగర్‌లో అడుగుపెట్టాలి. **- సుధాకర్, నల్లగొండ**

కాంగ్రెస్‌ను భూస్థాపితం చేస్తాం

నిరుద్యోగులకు న్యాయం చేస్తామని, పోస్టులు పెంచుతామని కాంగ్రెస్ నిరుద్యోగులను వాడుకుని అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చాక మమ్మల్ని పూర్తిగా విస్మరించింది. రెచ్చగొట్టి బస్సు యాత్ర చేయించారు. పోస్టులు పెంచకుండా, నిరుద్యోగుల మీద దమనకాండను కొనసాగించారు. కాంగ్రెస్‌కు స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెబుతాం. భవిష్యత్తు లేకుండా భూస్థాపితం చేస్తాం. **- ఉపేందర్, ఖమ్మం**

24 గంటల ఉచిత కరెంట్‌ను కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటు

మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): 24 గంటల కరెంటు విషయంలో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్టు వ్యవహరిస్తున్నదని ఎక్స్‌వేదికగా మండిపడ్డారు. దేశంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటును అందించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణను కేసీఆర్ తీర్చిదిద్దితే, ఆ ఘనత తమదేనంటూ ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు.గతంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు దండగ అని, మూడు గంటల కరెంటు సరిపోతుందని రైతు వ్యతిరేక వైఖరిని ప్రకటించిన చరిత్ర రేవంత్‌రెడ్డిది, కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధిని చూపించుకునే ముఖం లేక, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ సాధించిన అభివృద్ధిని చూపించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని, అది కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి, మోసపూరిత విధానానికి మరో నిదర్శనమని స్పష్టంచేశారు.

సర్కారు తీరుపై 76వ ప్రశ్ననూ పొందుపర్చాలి

బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర ప్రభుత్వం కులగణనలో భాగంగా నిర్వహించనున్న సర్వేలో కాంగ్రెస్ సర్కారు తీరుపై 76వ ప్రశ్ననూ పొందుపర్చాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి సూచించారు. కులగణనలో 75 ప్రశ్నల ఫార్మాట్ రూపొందించారని, వీటితో పాటు 11 నెలల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలుసుకోవాలని సూచించారు. 40 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, పంటలన్నింటికీ రూ.500 బోనస్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకున్నది నిజమా? అలాగే రుణమాఫీ పొందిన విషయాన్ని తేల్చుకోవాలని, ఈ విషయాల్లో రైతులు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్ర పర్యటనకు వస్తున్న రాహుల్‌గాంధీని వరంగల్ ఏనుమాముల మార్కెట్‌కు తీసుకెళ్లి పరీక్షించుకోవాలని సూచించారు. రెండు లక్షల ఉద్యోగాల్లో నిజమెంతో నిరుద్యోగుల దగ్గరికి రాహుల్‌ను తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను గాలికి వదిలేసి వాటిపై గొప్పలు చెప్పుకునే దౌర్భాగ్యం వచ్చిందని మధనడుతూ.. బయట తిరిగేందుకు భయపడుతున్నారో లేదో తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు.

మల్దకల్ మండలం బిజ్వారంలో మృతురాలు రాజేశ్వరి తల్లి కవితతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

రాష్ట్రంలో అరాచక పాలన

- ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులా?
- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

గద్వాల, నవంబర్ 4 : 'ముఖ్యమంత్రి వద్దే హోంశాఖ ఉండటంతో రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతున్నది. 30 యాక్ట్ ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నది.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమైంది' అంటూ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ధ్వజమెత్తారు. సోమవారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడారు. ముందుగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో ఉదయం మైనర్‌పై లైంగికదాడికి యత్నం జరిగితే సాయంత్రం వరకు పోలీసులు కేసు నమోదు చేయలేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో మైనర్లకు భద్రత లేకుండా పోయిందని అన్నారు. 'పేదల ఇండ్లు ఎందుకు కూల్చారు?' అన్నందుకు తన సోదరుడిపై కేసు నమోదు చేసి జైలుకు పంపారని మండిపడ్డారు. అలాగే బాధితులకు అండగా నిలిస్తే తనపైనా కేసు నమోదు చేశారని.. సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తారా? ఇదెక్కడి పోలీస్ వ్యవస్థ అని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఆందోళనలు చేస్తే.. దాన్ని అణచి వేయడానికి జిల్లాల్లో 30 యాక్ట్ అమలు చేయడం ద్వారా రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నదని మండిపడ్డారు. మైనర్ బాలిక రాజేశ్వరి మృతి చెందితే ఇక్కడి ఎమ్మెల్యే, ఎంపీ, ఉమ్మడి జిల్లాలో మంత్రి ఉన్నా ఆ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. మైనర్ బాలిక చావుకు అధికార పార్టీ నేతనే కారణమని ఆయన ఆరోపించారు.

పెద్దలకు నోటీసులు.. పేదలకు కూల్చివేతలా?

- అన్యాయం చేస్తే చరిత్ర హీనుడిగా రేవంత్: దాసోజు
- హైదరాబాద్ ప్రజలపై రేవంత్ కక్ష సాధింపు: రాగిడి
- మూసీ డీపీఆర్ వెబ్‌సైట్‌లో పెట్టాలి: దిడ్డి సుధాకర్
- ఆప్ రౌండ్‌టేబుల్ మీటింగ్‌లో వక్తల ఆగ్రహం

సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్,రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

ఖైరతాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ) : మూసీ ప్రక్షాళన, హైడ్రా పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి పేదల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వివిధ పార్టీల నేతలు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దలు, చుట్టాలు, పక్కాలకు నోటీసులతో సరిపెట్టి, పేదల ఇండ్లు రాత్రికి రాత్రే కూల్చివేయడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు ప్రభుత్వం, సీఎం తీరును తప్పుబట్టారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్‌నేత దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ సబర్మతి, గంగా, కొరియా నదుల పేర్లు చెబుతున్న రేవంత్ ముందుగా మూసీ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. ఫోర్త్ సిటీ, మూసీ ప్రక్షాళన తెరపైకి తీసుకొస్తూ ఎన్నికల హామీలు పక్కన పెట్టారని మండిపడ్డారు. మూసీ కాలుష్యాన్ని అరికట్టకుండా ప్రక్షాళన అసాధ్యమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 16 మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేసినట్టు గుర్తుచేశారు. సమగ్రమైన అధ్యయనం, ప్రజల భాగస్వామ్యంతోనే మూసీని ప్రక్షాళన సాధ్యమని తెలిపారు. బుల్డోజర్ రాజ్ నహీ చలేంగే అంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెబుతుంటే తెలంగాణలో రేవంత్ బుల్డోజర్ రాజ్యమే నడిపిస్తున్నారని నిప్పులుచెరిగారు. కొరియాలో నదీ ప్రక్షాళనలో అవినీతికి పాల్పడ్డ ప్రభుత్వాధినేతకు జైలు శిక్ష పడిందని, ప్రైవేటు కంపెనీల ఎస్టిమేషన్లతో పనులు చేస్తే రేవంత్‌కు కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు.

కాంగ్రెస్ తప్పుడు ప్రచారం బహిర్గతం: రాగిడి లక్ష్మారెడ్డి

బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారని, అది మనసులో పెట్టుకుని సీఎం రేవంత్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మూసీ అభివృద్ధి మాటున పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారని విమర్శించారు. పేదలు కష్టపడి 40, 50 గజాలలో కట్టుకున్న ఇండ్లను కూల్చి రాత్రికి రాత్రి రోడ్డున పడేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టలేదని తప్పుడు ప్రచారం చేసిన కాంగ్రెస్ నేతలు నేడు ఆ ఇండ్లనే మూసీ బాధితులకు ఇస్తామని చెప్పడాన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు.

అందరితో చర్చించాలి: దిడ్డి సుధాకర్

ఆప్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణకు ఎవరూ వ్యతిరేకం కాదని, కానీ ప్రాజెక్టు చేపట్టే ముందు అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉందని అన్నారు. అలాగే పర్యావరణ వేత్తలు సలహాలు, సూచనలతో డీపీఆర్ తయారు చేసి వెబ్‌సైట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీడీపీ, జనసేన, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఫార్వర్డ్ బ్లాక్ నేతలు పాల్గొన్నారు.

వచ్చే నెల 19 నుంచి 'హైదరాబాద్ బుక్ ఫెయిర్'

ఖైరతాబాద్, నవంబర్ 4: పుస్తక ప్రియులకు శుభవార్త. వచ్చే నెల 19 నుంచి 'హైదరాబాద్ బుక్ ఫెయిర్' ప్రారంభంకానున్నది. ఎన్టీఆర్ స్టేడియం వేదికగా డిసెంబర్ 19 నుంచి 29 వరకు ఈ పుస్తక ప్రదర్శన కొనసాగనున్నదని హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ అధ్యక్షుడు యాకుబ్ తెలిపారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుక్ ఫేయిర్ లోగోను ఆవిష్కరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశ, విదేశాలకు చెందిన పుస్తకాలు బుక్ ఫెయిర్‌లో అందుబాటులో ఉండనున్నట్టు వెల్లడించారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సీనియర్ ఎడిటర్ కే రామచంద్రమూర్తి, ప్రొఫెసర్ రమా మేల్కోటే, సొసైటీ ప్రధాన కార్యదర్శి వాసు, కోశాధికారి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డి, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆస్కీతో సెయిల్ ఒప్పందం

హైదరాబాద్, నవంబర్ 4(నమస్తే తెలంగాణ): అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ(ఆస్కీ)తో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా(సెయిల్) ఒప్పందం కుదుర్చుకున్నది. సెయిల్‌లో కొత్తగా పదోన్నతి పొందిన ఎగ్జిక్యూటివ్‌ల మేనేజ్ మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల నిర్వహణ కోసం ఈ ఒప్పంద చేసుకున్నది. ఈ మేరకు సోమవారం ఇరు సంస్థల అధికారులు ఒప్పందంపై సంతకాలు చేశారు.

జీవన్‌దాన్ నోడల్ ఆఫీసర్‌గా శ్రీభూషణ్ రాజు

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): అవయవ దానం ప్రక్రియను పర్యవేక్షించే జీవన్‌దాన్ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్‌గా డాక్టర్ శ్రీభూషణ్ రాజు నియమితులయ్యారు. ఈ మేరకు వైద్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీభూషణ్ రాజు ప్రస్తుతం నిమ్స్‌లో నెఫ్రాలజీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

ప్రైవేట్ చదువులు మన దగ్గరే ఎక్కువ

- ప్రత్యేకించి ప్రైమరీ తరగతుల్లో అధికం
- మొదటి వరుసలో మణిపూర్, తెలంగాణ, పుదుచ్చేరి
- ఆడపిల్లలు సర్కారు బడికి.. మగపిల్లలు ప్రైవేటుకు
- వెల్లడించిన ఎన్ఎస్ఎస్వో సర్వే

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): ప్రైవేట్ చదువులు తెలంగాణలోనే అధికంగా ఉన్నాయి. ప్రత్యేకించి 1-5తరగతుల్లో అత్యధికులు ప్రైవేట్ బడుల్లోనే చదువుతున్నారు. జాతీయంగా మణిపూర్, తెలంగాణ, పుదుచ్చేరిలు మొదటి వరుసలో ఉన్నాయి. ఇదే విషయం నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్(ఎన్ఎస్ఎస్వో)లో వెల్లడైంది. తల్లిదండ్రుల ఆదాయ వ్యయాలు, ఆకాంక్షలు పెరుగుతుండటంతోనే ప్రైవేటు చదువులు అధికమవుతున్నాయి. దీంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో మాతృభాషలో బోధిస్తుండగా, ప్రైవేట్‌లో ఇంగ్లిష్‌మీడియంలో బోధిస్తున్నారు. చిన్న బడ్జెట్ స్కూళ్లైనా పర్వాలేదన్నట్టుగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్‌లో చేర్పిస్తున్నట్టు నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే జాతీయంగా పరిస్థితి భిన్నంగా ఉంది. జాతీయ స్థాయిలో ప్రైమరీ చదువులకు అత్యధికులు సర్కారు స్కూళ్ల వైపు మెగ్గు చూపుతున్నారు.

ఎన్ఎస్ఎస్వో సర్వే వివరాలిలా..

- జాతీయంగా సర్కారు బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ రేషియో 66.7శాతముండగా, ప్రైవేట్ స్కూళ్లల్లో కేవలం 23.4శాతమే.
- పశ్చిమబెంగాల్‌లో ప్రాథమిక తరగతుల్లోని విద్యార్థులు కేవలం 5శాతం ప్రైవేట్ బడుల్లో చేరుతున్నారు. జాతీయంగా ఇదే అత్యల్పం. ఆ తర్వాత త్రిపురలో 6.2శాతం, ఒడిశాలో 6.3శాతం విద్యార్థులు మాత్రమే ప్రైవేట్ స్కూళ్లల్లో చదువుతున్నారు.
- గ్రామీణ ప్రాంతాల్లో మణిపూర్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అధికంగా ఎన్‌రోల్‌మెంట్ నమోదైంది.
- పట్టణ ప్రాంతాల్లో 43.8శాతం పిల్లలు ప్రైవేట్‌లో చేరితే, ప్రభుత్వ పాఠశాలల్లో 36.5శాతం మంది మాత్రమే చేరారు.
- ప్రాథమిక పాఠశాలల్లో చేరినవారిని తీసుకుంటే బాలికలు కేవలం 22.2 శాతం మాత్రమే ప్రైవేట్ బడుల్లో చేరగా, 68.4శాతం మంది బాలికలు ప్రభుత్వ బడుల్లోనే ఉన్నారు. ఇది లింగ వివక్షకు తార్కాణంగా నిలుస్తున్నది.
- జాతీయంగా బాలురు 65.3శాతం ప్రభుత్వ బడుల్లో ఉంటే 24.4శాతం ప్రైవేట్ బడుల్లో చదువుతున్నారు.
- ఏపీ, కర్ణాటక, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ సహా దేశంలోని సగం రాష్ట్రాల్లో పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్‌లోనే ఎక్కువ మంది చేరుతున్నారు.

రాష్ట్రంలో పరిస్థితి ఇలా

స్కూళ్లు	స్కూళ్ల శాతం	ఎన్‌రోల్‌మెంట్ శాతం
సర్కారు స్కూళ్లు	65.47	34.23
ప్రైవేట్ స్కూళ్లు	26.44	56.36
గురుకులాలు	3.02	7.78

డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌గా వెంకటేశ్వరరావు

మొదటిపేజీ తరువాయి...

వద్ద సమాచారం సేకరించవచ్చని పేర్కొన్నారు. మేధావులు, సంఘా లు, ఇతర వర్గాలతో సమావేశాలు నిర్వహించేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు. కాగా, బీసీ సంఘా ల ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో కలిశారు. డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటుపై కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్యే దా నం నాగేందర్, ఫిషర్‌మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వీ కృష్ణమోహన్ రావు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ రిసర్చ్ సెంటర్ ఫార్ పౌడర్ మెటలర్జీ ఎండ్ న్యూ మటీరియల్స్ (ఎఆర్‌సీఐఐ), హైదరాబాద్
INTERNATIONAL ADVANCED RESEARCH CENTRE FOR POWDER METALLURGY AND NEW MATERIALS (ARCI)
(विज्ञान और प्रौद्योगिकी विभाग, भारत सरकार का स्वायत्त अनुसंधान एवं विकास केंद्र)
(An Autonomous R&D Centre of Department of Science & Tech. Govt. of India)
आरसीआई–न्यू एयरपोर्ट रोड़, बालापुर, हैदराबाद – 500 005, तेलंगाना
RCI - New Airport Road, Balapur, Hyderabad - 500 005, Telangana

Advt. No. ARCI / HRD / SCD / 1 / 2024

अनुबंध के आधार पर नियोजन / Engagement on Contract Basis
विज्ञान संचारक और डिजाइनर / SCIENCE COMMUNICATOR & DESIGNER
एआरसीआई अनुबंध के आधार पर विज्ञान संचारक और डिजाइनर के एक पद हेतु उपयुक्त उम्मीदवार को नियोजित करने के लिए आवेदन आमंत्रित करता है।
ARCI invites applications to engage a suitable candidate for ONE post of Science Communicator & Designer on Contractual basis.
SCIENCE COMMUNICATOR & DESIGNER
Age: Not exceeding 40 years
Remuneration: Rs. 70,000/- p.m. (fixed)
Tenure: Initially for a period of 1 year which is extendable upto 3 years based on performance.
Essential Qualification:
1. Master's degree in Science with Materials Science as one of the subjects or M.Tech./M.E. in Materials Science and Engineering from a recognized University or equivalent.
2. 1-2 years of relevant experience in creative writing of scientific article, content development, graphic designing, visual media.
Last Date for submission of Applications is 17.11.2024
पूरा विज्ञापन के लि